చెలరేగిన సైబర్ నేరగాళ్లు

నగరంలో సైబర్ దొంగలు రెచ్చిపోయారు. హైకోర్టు మాజీ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌తో పాటు పలువురిని మోసం చేసి కోట్ల రూపాయలు కొల్లగొట్టారు. దీంతో బాధితులు సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

– సాక్షి, సిటీబ్యూరో

హైకోర్ట్ రిటైర్డ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌కు టోకరా

హైకోర్ట్ రిటైర్డ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి రూ.5.98 లక్షలు పోగొట్టుకున్నారు. ఈమేరకు సైబరాబాద్ సైబర్ క్రైమ్ ఠాణాలో శనివారం కేసు నమోదైంది. వివరాల్లోకి వెళితే.. హైటెక్ సిటీలో హైకోర్ట్ రిటైర్డ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ నివాసం ఉంటున్నారు. ఈమె ఈనెల 23న తన బ్యాంకు ఖాతా సమస్య పరిష్కారం కోసం గూగుల్‌లో కస్టమర్ కేర్ నంబరు వెతికారు. ఓ నెంబరుకు ఫోన్ చేయగా అవతలి నుంచి అమిత్ కుమార్ అనే వ్యక్తి పరిచయం చేసుకున్నాడు. సమస్య పరిష్కారం కావాలంటే 8787850553 వాట్సాప్ నంబర్‌లో కనెక్ట్ కావాలని సూచించారు. తరువాత కొద్ది సేపటికి వాట్సాప్ కాల్ చేసిన నేరస్తుడు.. ఏపీకే ఫైల్ లింక్ పంపి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించాడు.ఆ తరువాత లింక్ డౌన్‌లోడ్ కాగానే బాధితురాలికి తెలియకుండానే ఆమె ఫోన్ పూర్తిగా నేరస్తుల ఆధీనంలోకి వెళ్లిపోయింది. డెబిట్ కార్డ్ వివరాల ఆధారంగా ఫోన్‌కు వచ్చిన ఓటీపీలతో ఆమె బ్యాంక్ అకౌంట్‌ను హ్యాక్ చేశారు. ఈనెల 24న తన ఫోన్ హ్యాక్ అయిందని గుర్తించిన బాధితురాలు గూగుల్ పే, యోనో యాప్స్ బ్లాక్ చేసింది. అయినా నష్టం జరిగిపోయింది. ఈనెల 25న ఆమె మొబైల్‌కు వరుసగా మెసేజ్‌లు వచ్చాయి. మూడు విడతలుగా మొత్తం రూ. 5,98,050 ఆమె ఎస్‌బీఐ ఖాతా నుంచి యూపీఐ ద్వారా సైబర్ దొంగల ఖాతాల్లోకి బదిలీ అయిపోయాయి. మోసపోయానని గ్రహించిన బాధితురాలు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

ట్రేడింగ్ పేరుతో రూ.కోటికిపైగా..

మణికొండ: ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో సైబర్ నేరగాళ్లు పుప్పాలగూడకు చెందిన సి. ఉమారాణి నుంచి రూ. 1.25 కోట్లు కాజేశారు. సేవెక్సా సంస్థ ప్రతినిధులమని నమ్మించిన రాజ్‌వర్మ, రోహన్ అగర్వాల్ అనే వ్యక్తులు ఆన్‌లైన్ లింకుల ద్వారా తొలుత ఆమెతో రూ. 10.41 లక్షలు జమ చేయించారు. అనంతరం భారీ లాభాలు ఆశచూపి ఖాతాను 'గోల్డ్' కేటగిరీకి అప్‌గ్రేడ్ చేయడానికి రూ. 25 లక్షలు, 'ప్లాటినం' కేటగిరీకి రూ. 35 లక్షలు ఆర్‌టీజీఎస్ ద్వారా బదిలీ చేయించుకున్నారు. ఆ తర్వాత అకస్మాత్తుగా భారీ నష్టాలు చూపించి, ఖాతాను లాభాల్లోకి తెస్తామంటూ బెదిరించి మరో రూ. 65 లక్షలు జమ చేయించారు. ఆపై రూ. 50 లక్షలు కట్టాలని తీవ్ర ఒత్తిడి తెవడంతో ఆమె తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. చివరకు వారి నుంచి స్పందన లేకపోవడంతో బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు.

ప్రైవేటు ఉద్యోగికి రూ.కోటి..

నిజాంపేట్: స్టాక్ మార్కెట్‌లో భారీ లాభాల పేరుతో సైబర్ నేరగాళ్లు బాచుపల్లికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి శ్రీనివాసరావు(50)ను రూ.1.07 కోట్లకు ముంచేశారు.ఆగస్టు 2న ఆన్‌లైన్ ప్రకటన క్లిక్ చేయడంతో బాధితుడిని 'యస్ సెక్యూరిటీస్ గ్రూప్' అనే వాట్సాప్ గ్రూప్‌లో చేర్చారు. మొదట రూ.15 వేలు పెట్టుబడి పెట్టించగా, యాప్‌లో లాభాలు ఉన్నట్లు నమ్మించి సన్ షైన్ పిక్చర్స్ ఐపీఓ సాకుతో మరిన్ని పెట్టుబడులు పెట్టించారు. మొత్తం రూ.1,07,36,549 చెల్లించిన తర్వాత, డబ్బు విత్‌డ్రా చేసుకునేందుకు ప్రయత్నించగా పన్నులు, కమిషన్ పేరిట అదనపు మొత్తాలు డిమాండ్ చేశారు. మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు.

వ్యాపారికి రూ.63.39 లక్షలు..

నిజాంపేట్: స్టాక్ మార్కెట్, ఫారెక్స్ ట్రేడింగ్‌లో భారీ లాభాల పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రగతి నగర్‌కు చెందిన ఒక వ్యాపారిని రూ.63.39 లక్షలకు ముంచేశారు. ఆగస్టు 3న వాట్సాప్ ప్రకటన ద్వారా 'సౌమ్య చౌదరి' అనే గ్రూప్‌లో చేరిన బాధితుడితో 'హెచ్‌ఎఫ్ మార్కెటింగ్' అనే నకిలీ ట్రేడింగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. మొదట రూ.50 వేల పెట్టుబడికి లాభాలు చూపించి, విత్‌డ్రా కూడా ఇచ్చి నమ్మకం కలిగించారు. ఆపై రూ.63.39 లక్షలు పెట్టుబడి పెట్టించారు. యాప్‌లో రూ.1.49 కోట్ల లాభం చూపించినప్పటికీ అదనంగా రూ.30 లక్షలు డిమాండ్ చేయడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

తవ్వకుండానే తెలుసుకోవచ్చు

భూగర్భ అన్వేషణకు అధునాతన సాంకేతికత



డెన్మార్క్ టెక్నాలజీతో తయారైన పరికరం

ఉప్పల్: భూగర్భ నిర్మాణాలు, జల వసరులు, ఖనిజ నిక్షేపాలను వేగంగా, ఖచ్చితంగా గుర్తించేందుకు సీఎస్ఐఆర్ నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ) అధునాతన భూభౌతిక సర్వే సాంకేతికతలను అభివృద్ధి చేస్తోందని సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.సుభాష్ చంద్రన్ తెలిపారు. ఎన్‌జీఆర్ఐలో అభివృద్ధి చేస్తున్న టౌడ్ ట్రాన్సిస్ట్ ఎలక్ట్రో మ్యాగ్నటిక్(టీటీఈఎం) వ్యవస్థ ద్వారా భూగర్భంలోని పొరలను 2డి, 3డి పద్ధతుల్లో చిత్రీకరించవచ్చన్నారు. ఈ పరికరాన్ని ఏటీవి/క్వాడ్ బైక్‌కు అనుసంధానం చేసి ఎలాంటి తవ్వకాలు చేపట్టకుండానే భూమిలోపల 100 మీటర్ల లోతు వరకు ఏముందో గుర్తించి మ్యాప్ చేయవచ్చని తెలిపారు. మొదటిసారిగా డెన్మార్క్ టెక్నాలజీతో రూపుదిద్దుకున్న ఈ యంత్రం కేవలం ఎన్‌జీఆర్ వద్దే ఉందన్నారు.

24న సైకిల్, బైక్ ర్యాలీ

సాక్షి, సిటీబ్యూరో: మాదకద్రవ్యాల మహమ్మారిని రూపుమాపడమే తమ లక్ష్యమని తెలంగాణ ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా అన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఈగల్ ఫోర్స్ కార్యాలయంలో 'భారత్ ఎగైనెస్ట్ నార్కోటిక్స్' (బీఏఎన్) పోస్టర్లను ఆవిష్కరించారు.అక్టోబర్ 24న నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా వద్ద సైకిల్, బైక్, క్యాండిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రతిభా పురస్కారాలు ప్రదానం

నాంపల్లి: వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన ప్రముఖులకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 'ప్రతిభా పురస్కారాలు–2025' ప్రదానం చేశారు. శనివారం నాంపల్లిలోని ఎన్‌టీఆర్ కళామందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో 12 మంది సాహితీవేత్తలను ప్రతిభా పురస్కారాల పేరిట నగదు , జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ప్రముఖ సినీ నటులు మాగంటి మురళీ మోహన్ ముఖ్య అతిథిగా హాజరై పురస్కారాలను అందజేసి ప్రసంగించారు. వీసీ ఆచార్య వెలుదండ నిత్యానందరావు తదితరులు పాల్గొన్నారు. పురస్కార గ్రహీతలు వీరే: కవితా రంగం– బెల్లంకొండ ప్రసేన్, విమర్శ–పరిశోధన– ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, చిత్రలేఖనం– గుండోజు యాదగిరి, శిల్పం– బైరోజు వెంకటరమణాచారి, నృత్యం– ఆచార్య జొన్నలగడ్డ అనురాధ, సంగీతం– మహావాది సరిత , పత్రికా ప్రసార రంగం– డా.ఓలేటి పార్వతీశం, నాటక రంగం–ఎం.దివాకర్‌బాబు, జానపద కళలు– భట్టు కిషన్, అవధానం–ఆచార్య బేతవోలు రామబ్రహ్మం, ఉత్తమ రచయిత–ఆచార్య కె.ఆశాజ్యోతి, నవల/కథా –కె.వి.నరేందర్.

నేడు పింక్ పవర్ రన్ 3.0

- నెక్లెస్ రోడ్ వేదికగా రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పరుగు
- సందడి చేయనున్న సెలబ్రిటీలు

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ నగరం మరోసారి ఫిట్‌నెస్ కార్యక్రమానికి వేదికగా మారనుంది. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే 'పింక్ పవర్ రన్ 3.0'కు నగరం సిద్ధమైంది. ఎంఈఐఎల్, సుధారెడ్డి ఫౌండేషన్ల ఆధ్వర్యంలో ఆదివారం నెక్లెస్‌రోడ్డులోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ వేదికగా ఈ కార్యక్రమం జరుగనుంది. హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్, ప్రసాద్ ఐమ్యాక్స్ థియేటర్ సమీపం నుంచి ప్రారంభమయ్యే పరుగు.. నెక్లెస్‌రోడ్డులో కొనసాగి తిరిగి అదే ప్రాంగణంలో ముగుస్తుంది. 35 వేల మందికిపైగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 3, 5, 10, 21 కిలోమీటర్ల విభాగాల్లో నిర్వహించే ఈ రన్‌లో వయసుతో సంబంధం లేకుండా ఫిట్‌నెస్ ప్రియులు పాల్గొననున్నారు. కార్యక్రమానికి మంత్రి సీతక్క, అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్, డీజీపీ సీవీ ఆనంద్, మాజీ మిస్ వరల్డ్ థాయ్‌లాండ్ ఒపల్ సుచాత, భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్, ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్. థమన్, సినీ హీరో సిద్దు జొన్నలగడ్డ తదితరులు హాజరుకానున్నారు.

4 నుంచి 'మిసెస్ మామ్' సీజన్–10

గచ్చిబౌలి: గర్భిణులు, కాబోయే తల్లిదండ్రులకు గర్భధారణ, ప్రసవం, శిశుసంరక్షణపై అవగాహన కల్పించేందుకు కిమ్స్ కడల్స్ ఆధ్వర్యంలో 'మిసెస్ మామ్' కార్యక్రమం 10వ సీజన్‌లోకి అడుగు పెట్టింది. డాక్టర్ కె.శిల్పిరెడ్డి ఆధ్వర్యంలో క్రయోవివా సహకారంతో ఈ కార్యక్రమాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ఏడు నగరాల్లో నిర్వహించనున్నారు. '10 ఇయర్స్ ఆఫ్ గ్లోయింగ్ మదర్స్, గ్రోయింగ్ ఫ్యామిలీస్' అనే థీమ్‌తో అక్టోబర్ 4 నుంచి డిసెంబర్ 6వ తేదీ వరకు కార్యక్రమాలు కొనసాగుతాయి. నవంబర్ 28, 29 తేదీల్లో హైదరాబాద్‌లోని కన్హా శాంతి వనంలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. గ్రాండ్ ఫినాలే డిసెంబర్ 6న తెలంగాణ కల్చరల్ కాంట్రాక్టర్స్ క్లబ్‌లో నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను శనివారం కొండాపూర్‌లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో డాక్టర్ కె.శిల్పిరెడ్డి ఆవిష్కరించారు.

బస్సు, బైక్ ఢీ.. బీటెక్ విద్యార్థి దుర్మరణం

కిషోర్ (ఫైల్)

పోచారం: ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో బీటెక్ విద్యార్థి దుర్మరణం చెందగా.. ఓ యువతి తీవ్రంగా గాయపడింది. పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపిన మేరకు.. నాగర్‌కర్నూల్ జిల్లా తిప్పారెడ్డిపల్లికి చెందిన బద్దుల కిషోర్ (19) బీఎన్‌రెడ్డినగర్‌లో ఉంటూ ఇబ్రహీంపట్నంలోని సెయింట్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. బంధువు పిల్లి విజయ (25)ను పరీక్ష రాసేందుకు శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాలకు స్కూటీపై తీసుకెళ్తుండగా యమ్నంపేట రైల్వే బ్రిడ్జిపై ప్రమాదం జరిగింది. ఘట్‌కేసర్ నుంచి రాంపల్లి వైపు వెళ్తున్న బస్సును ఓవర్ టేక్ చేసే క్రమంలో బస్సును ఢీకొన్నాడు. స్కూటీ నడుపుతున్న కిషోర్, వెనక కూర్చున్న విజయ కింద పడిపోయారు. బస్ కండక్టర్ సమాచారం మేరకు వచ్చిన 108 సిబ్బంది పరీక్షించి కిషోర్ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. విజయను మేడిపల్లిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

నిమజ్జనంలో విషాదం..

టస్కర్ పైనుంచి పడి వ్యక్తి మృతి

దీపక్ (ఫైల్)

కాచిగూడ: టస్కర్ పైనుంచి ప్రమాదవశాత్తు పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ తెలిపిన మేరకు.. కర్ణాటకకు చెందిన దీపక్ (35) కాచిగూడ నింబోలిఅడ్డాలో ఉంటున్న సోదరుడి వద్దకు వచ్చాడు. శుక్రవారం నింబోలి అడ్డా నుంచి ట్యాంక్‌బండ్‌కు గణేశ్ విగ్రహాన్ని తరలిస్తున్న టస్కర్‌పై ఎక్కాడు. తెల్లవారుజామున ప్రమాదవశాత్తు టస్కర్ పైనుంచి వాహనం టైర్ల కింద పడిపోయాడు. గాయపడిన సందీప్‌ను చికిత్స నిమిత్తం పోలీసులు ఉస్మానియాకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

COLLEGE REQUIRED

■ REQUIRED Degree College Reputed group seeks to acquire a sick, dormant, or closed UG/PG Degree College under OU. Ph : 6281293420, 9440409440 [H-805616]

Real Estate

■ 1) 200 Sq. Yds, Road No. 10. Banjara Hills, Independent Villa East Facing. 2) 40 Acr Open Land Kukatpally Hydernagar. Contact : 9391015696 [H-801339]

FLAT FOR SALE

■ Himayatnagar Behind Tanishq, 2 BHK Flats 1100 Sft E & N facing 1st & 3rd Floors Position 4Months. 7396248688/ 9381583483 [HA-04677]

HOUSE FOR SALE

■ Own a spacious 2,040 Sq.ft. 3BHK Duplex Villa near ECIL and Cherlapally Railway Terminal. Ready to Occupy. Call:Ph: 9618247247 [HA-250]

LAND FOR SALE

■ 240+304=544 గజాలు @ మహేశ్వరం నుండి ఫ్యూచర్ సిటీ కలిపే హైవే ప్రక్కన. HMDA ఫైనల్ అప్రూవల్ పార్క్ ఎదురుగా. Rs: 11వేలు గజం. ఫోన్: 99 66 52 11 91 [H-805463]

■ కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూరులో పారమిత స్కూల్ వెనుక 1 ఎకరము ఏకమొత్తంగా అమ్మబడును. సంప్ర: సెల్: 9618337209. [SCA26014102]

■ HYD శామీర్‌పేట్‌లో 140 ఎకరాలు, సెక్రటరియేట్ దగ్గర 4 ఎకరాలు, శామీర్‌పేట్ R1 జోన్ రాజ బొల్లారంలో 31 ఎకరాలు ఏకమొత్తంగా అమ్మబడును. సెల్: 9618337209. [SCA26014103]

PLOT FOR SALE

■ 2018 కంపెనీ మెయిన్ రోడ్డుకు 24వ వెంచర్ 410ఎ.లు ఎర్రచందన ఫామ్ ల్యాండ్ గజం. 987 రూ. ప్రభుత్వములచే అన్ని అనుమతులు కలవు. 9014561287 [SCA26013905]

■ HMDA Layout 150 to 200 Sq. Yds, Nr.Kallem Balreddy Function Hall Peddamberpet, Hayathnagar. 60% Bank Loan Avlb.9849358949 [SCA26014097]

PROPERTY FOR SALE

■ Chennai Manali G+1 Property, 7 Rental units, 1.5GR Land, 5Ksq. ft built-up. 80K Rent. 15 Km from AnnaNagar. 3 CR Ph: 9380669395 [HA-9000]

TO-LET

■ జీడిమెట్లలో మెస్ విత్ ఫర్నీచర్‌తో రెంటుకు కలదు. Phone No. 9848454499 [HA-253]

Services

BUSINESS SERVICE

BUSINESS OFFER

■ హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో నాణ్యమైన A గ్రేడ్ కోనసీమ కొబ్బరి కాయలు డిస్ట్రిబ్యూషన్ చేపట్టి నెల నెల మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం. ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. ✆ 70137 17396 [1317238]

INSURANCE

■ LIC OF INDIA Offers Life Long Pension + Insurances = To Pay 5,10,15 Years. Health Insurances,Private Finances (1%), Part or Full Time Jobs Available. Lion SAMRAT 9246351657, 9246521657 [HA-1663]

PERSONAL CARE

OLD AGE HOME

■ వృద్ధులు, NRI'S లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్, ఉప్పల్ & చీర్యాల్. మీన్స్ భోజన వసతి. 7981467036, 939103 9990, 6281125552 [H-801277]

CHANGE OF NAME

■ I, Mahjabeen D/o. Syed Chand Pasha, R/o. H.No. 8-4-369/211/ 264/ A, SRT Nagar, Borabanda, Sanath nagar, Sanathnagar I E, Hyderabad, T.G henceforth be known as Syeda Mehjabeen D/o. Syed Chand Pasha [H-821149]

■ I,Mehraj W/o. Syed Chand Pasha, R/o. H.no.8-4-369/211/ 264/A, SRT Nagar,Bora banda, Sanath nagar IE, Hyd, TG- 500018. My Son name was wrongly entered into Aadhar Card as MD Muddasir Khan. Shall henceforth be known as "Syed Muddasir" [H-821150]

LOST

■ I, Srikanth Rao Narva S/o N. Manohar Rao, have Lost my Old Passport No. J9816942 while travelling from Gajularamaram to Balanagar in Bus. If found Call: 9666091234 [H-783551]

■ I, G DAYAKAR REDDY, S/o. G V SESHA REDDY, R/o. Flat No:B5A, Cosmopolitan Apts, Somajiguda, Hyd-500082, I Lost my Original Sale Deed Doc. No's 1) 80/2009, Property Situated at Flat no:B5A, Cosmopolitan Apts, Somajiguda, Hyd. 2) 1484/2009, Property Situated at Nellore. While Walking from Union Bank of India Madhura Nagar to Madhura Nagar Metro Station. A reward of Rs 50,000 will be given to the person who finds it. Call: 9448407091 [HA-1668]

Wanted

■ ప్రముఖ బ్యాటరీ షాప్‌లో పనిచేయుటకు వర్కర్స్ (M/F, P/F) & Tally Work (F) కావలెను మంచి జీతం కలదు. ఆరాంఘర్ చౌరస్తా, హైదరాబాద్. 7032925089, 8885509998 [H-821145]

■ హైదరాబాద్‌లోని టీ షాప్‌లో పనిచేయుటకు ఫుల్ టైమ్/పార్ట్ టైమ్ వర్కర్స్ కావలెను. Time: 9am to 5pm. జీతం:400/Day. Ph: 8247308157 [HA-04681]

■ ఇంట్లోనే ఉంటూ ప్రముఖ సంస్థలో P/F టైమ్ పనిచేయుటకు రిటైర్డ్, ప్రైవేట్ ఎంప్లాయిస్, హౌస్ వైఫ్స్ &10th ఆపైన చదివిన వారు కావలెను. 8074680699 [HA-19619]

■ తుర్కయాంజాల్, బ్రాహ్మణపల్లి రోడ్‌లో గల ఫార్మ్ కంపెనీ క్యాంటీన్‌లో వంట చేయుటకు వంట మనిషి కావలెను. 7032640251 [HA-2250]

■ బాలానగర్, చింతల్‌లోని కాస్మోటిక్ షాపులో పనిచేయుటకు బాయ్స్ కావలెను. Ph: 9032566888 [SCA26014104]

■ డ్రైవర్ : Eicher వెహికల్ నడుపుటకు అనుభవం గల కమర్షియల్ వెహికల్ డ్రైవర్ కావలెను. రాఘవ్ పాలిమర్స్, పఠాన్ చెరువు. ✆ 91601 91110 [B-3031]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. శాలరీ: 15,000 to 18,000+ ఇన్సెంటివ్, నాగోల్. Hyd. Ph: 9441524211 [HA-1666]

■ క్రిస్టియన్ హెల్ప్ లైన్: అడ్వకేట్లు, డాక్టర్లు, రిటైర్డ్ రెవెన్యూ, పోలీసు, మిలటరీ, సెక్యూరిటీ, బౌన్సర్లు, మేనేజర్లు జీ: 25–45K ప్రేయర్ టీం, ఫీల్డ్ ఆఫీసర్, (వర్క్ ఫ్రం హోం) టెలికాలర్స్, డాటా ఎంట్రీ, హెల్పర్స్, ఆయాలు, టీచర్లు, పాస్టర్లు జీ: 15–25K ఫ్రీ హాస్టల్, AP & TG అన్ని మండలాల్లో కమిటీలు. 9505251777, PCF Regd. [H-801338]

■ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన మా సంస్థ SPP లో మార్కెటింగ్ చేయుటకు GM లు కావలెను. సంప్రదించండి. ✆ 72784 79999 [B-1317099]

■ వంట, ఇంటిపని పిల్లలను పేషెంట్స్‌ని చూసుకోవడానికి కేర్‌టేకర్స్ పంపబడును. 6309807798, 9121099519 స్త్రీ/పు. వర్కర్స్ కావలెను. [SCA26014050]

■ Tele callers required Freshers or Experienced Educated & Good English Salary 13K incentives WFO call 7661959975/9701602345 [HA-08225]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-

గమనిక : జిఎస్టీ మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్ 9505507562	రాజేంద్రనగర్ 9010202372
ఎల్.బి.నగర్ 9010244403	కూకట్‌పల్లి 9912225476
తార్నాక 9010202751	బాలానగర్ 9951602997
సికింద్రాబాద్ 9010299013	మల్కాజ్‌గిరి 9505507562
అమీర్‌పేట్ 9912225453	చందానగర్ 9912225453

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

నేడు ఎఫ్‌ఎన్‌సీసీ ఎన్నికలు

ఓటు వేసే ప్రముఖుల్లో సీఎం రేవంత్‌రెడ్డి, చిరంజీవి తదితరులు

బంజారాహిల్స్: సెలబ్రిటీలు, వీవీఐపీలు, రాజకీయ నాయకులు సభ్యులుగా ఉన్న ప్రతిష్టాత్మక ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ (ఎఫ్‌ఎన్‌సీసీ) ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో ఈవీఎంలు వినియోగిస్తున్నారు. సాయంత్రం 4 నుంచి ఓట్లను లెక్కించనున్నారు. గంట వ్యవధిలోనే ఫలితాలు వెలువడనున్నాయి. మొత్తం 2,499 మంది ఓటర్లున్నారు. ఈ ఎన్నికల్లో కేఎస్ రామారావు, ఆదిశేషగిరిరావు ప్యానెళ్లు పోటీపడుతున్నాయి. ఎఫ్‌ఎన్‌సీసీలో సభ్యులుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సినీ ప్రముఖులు చిరంజీవి, అల్లు అర్జున్, రామ్ చరణ్‌తేజ్, మంచు మోహన్‌బాబు, వెంకటేష్, రవితేజ, శ్రీకాంత్, జీవితా రాజశేఖర్, రానా, దగ్గుపాటి సురేష్‌బాబు, బ్రహ్మానందం, దర్శకులు కే రాఘవేందర్‌రావు, రాజమౌళి, బీ గోపాల్, ఏ కోదండరామిరెడ్డి, నిర్మాతలు అల్లు అరవింద్, కేఎల్ నారాయణ, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, అరెకపూడి గాంధీ, మాజీ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కూన శ్రీశైలంగౌడ్ తదితరులు ఉన్నారు.

స్పైన్ సర్జన్స్ అసోసియేషన్ ఏర్పాటు

సుల్తాన్‌బజార్: మెరుగైన వైద్యసేవల కోసం అసోసియేషన్ ఆఫ్ స్పైన్ సర్జన్స్ ఆఫ్ తెలంగాణ (ఏఎస్ఎస్‌టీ) ఏర్పాటైంది. అధ్యక్షుడు డాక్టర్ రాఘవ్ దత్ ములుకుట్ల, కార్యదర్శి డాక్టర్ ఎ.పవన్ కుమార్, కోశాధికారి డాక్టర్ సురేష్ శనివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. యువ సర్జన్లు, పీజీ విద్యార్థులకు మెంటార్‌షిప్, కేస్ డిస్కషన్లు, వర్క్‌షాప్‌ల ద్వారా ఆధారిత వైద్య విధానాలను ప్రోత్సహించనున్నట్లు వారు పేర్కొన్నారు.

'నల్సార్'లో డాక్యుమెంటరీ..

చర్య తీసుకోండి: రాజాసింగ్

అబిడ్స్: నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో ఉమర్ ఖలీద్‌పై రూపొందించిన 'ప్రిజనర్ నంబర్ 626710 ఈజ్ ప్రెజెంట్' డాక్యుమెంటరీని ప్రదర్శించడంపై గోషామహాల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. న్యాయస్థానాల్లో సున్నితమైన కేసులు విచారణలో ఉన్న నేపథ్యంలో విశ్వవిద్యాలయ ప్రాంగణాలు ఇలాంటి కార్యక్రమాలకు వేదికలుగా మారాలా? అని ప్రశ్నించారు. సెప్టెంబర్ 23న విద్యార్థుల బృందం ఈ ప్రదర్శన నిర్వహించినట్లు వచ్చిన వార్తలపై ఆయన స్పందించారు. ఉమర్ ఖలీద్ 2020 ఫిబ్రవరిలో ఈశాన్య ఢిల్లీ అల్లర్లకు సంబంధించిన కుట్ర కేసులో నిందితుడిగా ఉన్నారని, 'ఉపా'తో పాటు ఇతర చట్టాల కింద అభియోగాలు ఎదుర్కొంటున్నారన్నారు.

గడువులోగా ఎస్టీపీల పనులు పూర్తి

సాక్షి,సిటీబ్యూరో : మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్టీపీల నిర్మాణం , అనుబంధ మౌలిక వసతుల పనుల పురోగతిపై శనివారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఎస్టీపీకి దశలవారీ లక్ష్యాలు, వాటిని చేరుకోవాల్సిన తేదీలు నిర్దేశించాలని ఆదేశించారు. ప్రతి 15 రోజులకోసారి ఈ నివేదిక ఆధారంగా పనుల పురోగతిని సమీక్షిస్తామని వెల్లడించారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా

ROSAR బ్రాంచ్: నం. 3-5-822/5, మొదటి అంతస్తు, హైదర్‌గూడ మెయిన్ రోడ్, హైదర్‌గూడ, హైదరాబాద్–500029. ఇమెయిల్: vjahyd@bankofbaroda.co.in, వెబ్‌సైట్: www.bankofbaroda.com

SARFAESI చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

అనుబంధం IV-A & II-A (రూల్ 9(1)కు నిబంధనలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 9(1)కు నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

రుణగ్రహీత/లు, గ్యారంటార్/లు మరియు తనఖాదారు/లు: మెసర్స్ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్, ప్రాతినిధ్యంవహించు మేనేజింగ్ పార్ట్‌నర్: శ్రీ శ్రీనివాస్ నందమూరి (ఎ) శ్రీ శ్రీనివాస్ నందమూరి, (బి) శ్రీమతి నందమూరి సురేఖ, I) ఇం.నం. 12-1-485/EP, ప్లాట్ నం.52, ధనలక్ష్మీ కాలనీ, హయత్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్–500068; II) ఇం.నం. 2–4–1048/19, సర్వే నం.133, ప్లాట్ నం.19, సమతాపూరి కాలనీ, నాగోల్ గ్రామం, ఉప్పల్ మండలం, జిహెచ్‌ఎంసి–ఎల్బీనగర్, రంగారెడ్డి, హైదరాబాద్–500102. 2) శ్రీ నందమూరి శ్రీనివాస్, ఇం.నం.12–1–537, విజయ డయాగ్నోస్టిక్ దగ్గర, బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్–500068. 3) శ్రీమతి నందమూరి సురేఖ, ఇం.నం.12-1-485/EP, ప్లాట్ నం.52, ధనలక్ష్మీ కాలనీ, బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్–500068 వారి నుండి బ్యాంక్ ఆఫ్ బరోడా, రోజర్ బ్రాంచ్, హైదరాబాద్ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి 24-09-2026 నాటికి మొత్తం రూ. 5,10,07,904/- (ఐదు కోట్ల పది లక్షల ఏడు వేల తొమ్మిది వందల నాలుగు రూపాయలు మాత్రమే) మరియు 25-09-2026 నుండి దానిపై తదుపరి వడ్డీ ప్లస్ వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులను రికవరీ చేయడానికి సెక్యూర్డ్ క్రెడిటార్(ల)కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తులు బ్యాంక్ ఆఫ్ బరోడా, రోజర్ బ్రాంచ్, హైదరాబాద్ అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటార్‌చే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిన స్థిరాస్తులు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 07-11-2026న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా డైరెక్టర్(ల)కు, రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరణ

శ్రీ నందమూరి శ్రీనివాస్ పేరున గల రంగారెడ్డి తూర్పు రిజిస్ట్రార్ కార్యాలయం, ఎల్బీనగర్, రిజిస్ట్రేషన్ జిల్లా, ఎల్బీనగర్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం, నాగోల్ గ్రామంలోని సమతాపూరి కాలనీ, బ్లాక్ నం.3 వద్ద గల RCC రూఫ్‌తో 528 చ.అ. ప్లింత్ ఏరియా కలిగి, 125 చ.గజాలు లేదా 104.5 చ.మీటర్ల విస్తీర్ణం, సర్వే నం.133లోని ప్లాట్ నం.19 పార్ట్ (పశ్చిమ పోర్షన్)లోని భాగంలోని ఇ.నం.2–4–1048/19 కలిగిన నివాస ఇల్లు ఆవరణ ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.19 పార్ట్ (పశ్చిమ పోర్షన్)లోని భాగం, దక్షిణం: 40' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.19 పార్ట్ (తూర్పు పోర్షన్), పశ్చిమం: 32' వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ. 1,35,80,000/- ; బయానా : రూ. 13,58,000/- ; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 1,00,000/-

శ్రీ నందమూరి శ్రీనివాస్ పేరున గల ఎస్ఆర్ఓ మహేశ్వరం, రంగారెడ్డి జిల్లా పరిధిలోని రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్‌పేట్ నగర పంచాయతీ (గతంలో పెద్దఅంబర్‌పేట్ గ్రామపంచాయతీ) పరిధిలోని హయత్‌నగర్ రెవెన్యూ మండలం, పెద్దఅంబర్‌పేట్ గ్రామం వద్ద గల సర్వే నం.326 లోని RCC రూఫ్‌తో 1121 చ.అ. నిర్మిత ఏరియా కలిగి, 138.89 చ.గజాలు లేదా దానికి సమానమైన 116.12 చ.మీటర్ల విస్తీర్ణం గల ప్లాట్ నం.121–బి మరియు 122–ఎ (ప్లాట్ నం.122 పశ్చిమ వైపు భాగం మరియు ప్లాట్ నం.121 తూర్పు వైపు భాగం) కలిగిన నిర్మించబడిన ఇల్లు ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.125 భాగం మరియు ప్లాట్ నం.126 భాగం, దక్షిణం: 40'-00" వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.122 భాగం, పశ్చిమం: ప్లాట్ నం.121 భాగం.

రిజర్వు ధర : రూ. 59,20,000/- ; బయానా : రూ. 5,92,000/- ; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

మెసర్స్ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్, ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ నందమూరి శ్రీనివాస్ పేరున గల రంగారెడ్డి జిల్లా, ఎస్ఆర్ఓ అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద నమోదైన పిగ్లిపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెంట్ మండలం, పిగ్లిపూర్ గ్రామంలోని "గ్రీన్‌హిల్స్" వద్ద గల సర్వే నం.51/ఎలోని 200 చ.గజాలు లేదా 167.23 చ.మీటర్ల విస్తీర్ణం గల ప్లాట్ నం.64 కలిగిన ఖాళీ భూమి ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.63, దక్షిణం: ప్లాట్ నం.65, తూర్పు: ప్లాట్ నం.25, పశ్చిమం: 33' వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ. 8,10,000/- ; బయానా : రూ. 81,000/- ; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 25,000/-

మెసర్స్ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్, ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ నందమూరి శ్రీనివాస్ పేరున గల రంగారెడ్డి జిల్లా, ఎస్ఆర్ఓ అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద నమోదైన పిగ్లిపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెంట్ మండలం, పిగ్లిపూర్ గ్రామంలోని "గ్రీన్‌హిల్స్" వద్ద గల సర్వే నం.51/ఎలోని 200 చ.గజాలు లేదా 167.23 చ.మీటర్ల విస్తీర్ణం గల ప్లాట్ నం.60 కలిగిన ఖాళీ భూమి ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.59, దక్షిణం: ప్లాట్ నం.61, తూర్పు: ప్లాట్ నం.29, పశ్చిమం: 30' వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ. 8,10,000/- ; బయానా : రూ. 81,000/- ; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 25,000/-

మెసర్స్ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్, ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ నందమూరి శ్రీనివాస్ పేరున గల రంగారెడ్డి జిల్లా, ఎస్ఆర్ఓ అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద నమోదైన పిగ్లిపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెంట్ మండలం, పిగ్లిపూర్ గ్రామంలోని "గ్రీన్‌హిల్స్" వద్ద గల సర్వే నం.51/ఎలోని 200 చ.గజాలు లేదా 167.23 చ.మీటర్ల విస్తీర్ణం గల ప్లాట్ నం.29 కలిగిన ఖాళీ భూమి ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.30, దక్షిణం: ప్లాట్ నం.28, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నం.60.

రిజర్వు ధర : రూ. 8,10,000/- ; బయానా : రూ. 81,000/- ; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 25,000/-

మెసర్స్ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్, ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ నందమూరి శ్రీనివాస్ పేరున గల పెద్దఅంబర్‌పేట్, రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా పరిధిలోని రంగారెడ్డి జిల్లా, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, పసుమాముల గ్రామం వద్ద గల సర్వే నం.136/భాగం లోని మొత్తం 282 చ.గజాలు లేదా దానికి సమానమైన 235.78 చ.మీటర్ల విస్తీర్ణం గల, 141 చ.గజాల విస్తీర్ణం గల ప్లాట్ నం.31 మరియు 141 చ.గజాల విస్తీర్ణం గల ప్లాట్ నం.32 కలిగిన ఖాళీ భూమి ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.30, దక్షిణం: ప్లాట్ నం.33, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్లు చేయబడిన ఏరియా.

రిజర్వు ధర : రూ. 58,40,000/- ; బయానా : రూ. 5,84,000/- ; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

మెసర్స్ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్, ప్రాతినిధ్యంవహించు మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ నందమూరి శ్రీనివాస్ పేరున గల పెద్దఅంబర్‌పేట్, రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా పరిధిలోని రంగారెడ్డి జిల్లా, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, పసుమాముల గ్రామం వద్ద గల సర్వే నం.136/భాగం లోని మొత్తం 200.37 చ.గజాలు లేదా దానికి సమానమైన 167.52 చ.మీటర్ల విస్తీర్ణం గల ప్లాట్ నం.34 కలిగిన ఖాళీ భూమి ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.33, దక్షిణం: OHT, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్లు చేయబడిన ఏరియా.

రిజర్వు ధర : రూ. 41,50,000/- ; బయానా : రూ. 4,15,000/- ; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

తెలిసిన తాకట్టు రుణభారాలు: లేవు

వేలం తేది : 07-11-2026, వేలం సమయం: ఉ. 11.00 గం.ల నుండి మ. 03.00 గం.ల వరకు
(10 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)

బిడ్ మరియు బయానా దాఖలుకు చివరి తేది: 07-11-2026, ఉ. 10.00 గం. వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం :
30-10-2026న ఉ. 11.00 గం.ల నుండి మ. 01.00 గం.ల వరకు ముందస్తు అపాయింట్‌మెంట్‌తో

ఏవైనా స్పష్టీకరణలు లేదా తదుపరి వివరాల కొరకు అధీకృత అధికారి మరియు చీఫ్ మేనేజర్ వారిని టెలిఫోన్: 040-23421635 & Cell: 88771 71915 లో సంప్రదించండి మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారిని వెబ్ పోర్టల్ https://BAANKNET.com లో సంప్రదించవచ్చు. ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీకి ముందు https://BAANKNET.comలో ఏర్పాటు చేసిన మార్గదర్శకాల ప్రకారం ఇ-వేలం వెబ్‌సైట్‌లో తమంతటతాము నమోదు చేసుకున్నట్లు మరియు సర్వీస్ ప్రొవైడర్ ద్వారా ఏర్పాటు చేయబడిన వర్చ్యువల్ వ్యాలెట్‌లో బయానా డిపాజిట్ చేసినట్లు రూఢీ చేసుకోవాలి. అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ లింక్ https://www.bankofbaroda.bank.in/e-auction రిఫరు చేయండి / దర్శించండి.

ప్రదేశం : హైదరాబాద్, తేది : 25-09-2026
సం/- అధీకృత అధికారి మరియు చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా